జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## ఆదిలాబాద్
మంచిర్యాల - నిర్మల్ - కుమ్రంభీం - ఆసిఫాబాద్
ఆదివారం | 12 | జనవరి | 2025 ◆ పేజీలు : 6



## ట్రాఫిక్ నిబంధనలు ప్రతి ఒక్కరూ పాటించాలి

### నిర్మల్ జిల్లా ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల



*నిర్మల్ అర్బన్, జనవరి 11 (ప్రజాజ్యోతి )*

ప్రజలకు ఇబ్బంది కలగకుండా రోడ్డు పక్కన ఉండే చిరు వ్యాపారులు పోలీసుల సూచనలు తప్పక పాటించాలి. జిల్లా కేంద్రంలో ఎస్పి డాక్టర్ జానకి షర్మిల ఐపిఎస్ శనివారం స్వయంగా రాజేష్ మీన ఐపిఎస్, ఏ.ఎస్పీ నిర్మల్ పట్టణ పోలీస్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ ల తో కలిసి పట్టణం లో ఎక్కువగా రద్దీగా ఉన్న కూడళ్ళ వద్ద కలియ తిరిగి వ్యాపారులతో మాట్లాడి సిబ్బందికి

మిగతా 2 లో...





# రైతు బంధు, రైతు భీమా
# పథకాలను కొనసాగించాలి

**బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా , రాస్తారోకో**

**రైతు భీమా , రైతు బంధు ఇచ్చిన ఘనత కేసిఆర్ కే దక్కు తుంది**

**బిఆర్ఎస్ పార్టీ ధర్నాకు పోలీసుల ఆటంకం**

**రైతుల పక్షాన చేస్తున్న నిరసన లో అరెస్టులకు భయపడం**

**మాజీ మంత్రి జోగు రామన్న**

*ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 11 (ప్రజాజ్యోతి )*

రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని గత బిఆర్ ఎస్ ప్రభుత్వం ప్రారంభించిన రైతు బంధు రైతు బీమా పథకాలను యధావిధిగా కొనసాగించాల ని, గత ఎన్నికల ముందు కాం గ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెం టీలను తప్పకుండా అమలు చేసి రైతు సంక్షేమానికి కృషి చే యాలని మాజీ మంత్రి జోగు రామన్న డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రైతు బందు, రైతు బీమా పథకా లను ఎగ్గొట్టి మోసం చేయడా న్ని నిరసిస్తూ బిఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బోరజ్ జాతీయ రహదారి పై ధర్నా, రాస్తారోకో చేప ట్టారు. మాజీ మంత్రి జోగు రామన్న రోడ్డుపై బైఠా యించి పెద్ద ఎత్తున నినాదాలు చేశా రు. రాస్తారోకో వద్ద పోలీసులు కార్యకర్తల మధ్య తోపులాటకు దారి తిసింది. 420 హామీలతో పాటు రైతుల కొందాల్సిన రైతు బీమా రైతు బంధు అందెవరకు ఇలాంటి నిరసన కార్యక్రమాలతో పాటు ఆందోళన కార్యక్రమాలు చేప డతామని, పోలీ సుల బెదిరింపులకు అక్రమ అరె స్టులకు భయపడేది లేదని హెచ్చరించారు. అనం తరం జోగు రామన్న మాట్లాడుతూ గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం లో రైతులకు రైతు బంధు, రైతు బీ మా సమ యానికి అందించి వా రి అభివృద్ధికి తోడ్పాటునంది స్తే అది చూసి ఓర్వలేని కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో కౌలు రై తులతో పాటు 15000 రైతు బంధు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం రైతులు పంట పెట్టుబడి లేక తీవ్ర ఇ బ్బందులు ఎదుర్కొంటున్నా రని రైతుల ఆత్మహత్య లను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రోత్సహించ ద్దని జోగు రామన్న డిమాండ్ చేశారు. గత బి.ఆర్.ఎస్ ప్రభు త్వంలో రైతు సంక్షేమమే రైతు బీమా రైతు బంధు పథ కాలను మాజీ సీఎం కేసీఆర్ యుద్ధ ప్రాతిపదికన తీసు కొచ్చి రైతు సంక్షేమానికి కృషి చేశారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల

మిగతా 2 లో...



## ఆదివాసీ కుటుంబాలకు...
# పోలీసుల అండ...

**వారి సంక్షేమమే పోలీసుల లక్ష్యం..**

**మేము ఉన్నాం మీకోసం అంటూ భరోసా కల్పిస్తూ అందరితో సహపంక్తి భోజనం చేసిన పోలీస్ అధికారులు**

**మంచిర్యాల డీసీపీ ఐపిఎస్ ఏ. భాస్కర్**

*బెల్లంపల్లి, జనవరి 11 (ప్రజాజ్యోతి )*

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి మంచిర్యాల జోన్ మాదారం పోలీస్ స్టేషన్ పరిధిలోణి నర్సాపూర్ (బెజ్జాల) గ్రామంలో తాండూర్ సర్కిల్ పోలీసు వారి ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ సొసైటీ వారి సహకారం తో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం లో భాగంగా పోలీస్ మీకోసం కార్యక్రమం నిర్వహించి ఆదివాసీ గిరిజన కుటుంబాలకు దుప్పట్లు, నిత్య అవసర సరుకుల, వంట సామాగ్రి, చీరలు, దోతులు, లుంగీల పంపిణి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్ ఐపిఎస్., బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్ హాజరైనారు. వారిని ప్రజలు వారి సంప్రదాయ డప్పు వాయిద్యాలతో సంప్రదాయం స్వాగతం పలి కారు. ఈ సందర్భంగా డిసీపీ మాట్లాడుతూ.... ప్రజల కోసమే

మిగతా 2 లో...

## చైనా మాంజా వినియోగం..
# చట్ట రీత్యా నేరం

**ఆదిలాబాద్ డిఎస్పీ జీవన్ రెడ్డి**




2 లో...

**విలేకరులకు ఇళ్ల స్థలాలు ఇ వ్వాలని ప్రభుత్వ స్థలాలను ఎంపిక చేస్తే తప్పా**

**అదిలాబాదుకు మంచి చేస్తున్న ముఖ్యమంత్రిని పొగడడం తప్పా**

**అదిలాబాద్ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చే వరకు విశ్రమించను**

**ఓ మూర్ఖుడి ఆరోపణలను తాను పట్టించుకోను**

**దమ్ముంటే మీ ప్రభుత్వం తో వి చారణ జరిపించండి**

**ఆరోపణలను నిరూపించండి**

**ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్**

## రాజకీయంగా ఎదుగుదలను...
# ఓర్వలేకనే బురద రాజకీయాలు



2 లో...

## ట్రాఫిక్ నిబంధనలు ప్రతి ఒక్కరూ పాటించాలి



(మొదటి పేజీ తరువాయి...)

తగు సూచనలు చేశారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ట్రాఫిక్ సమస్యను అధికమించటానికి తగు చర్యలు చేపడతామని అన్నారు. బస్టాండ్, అంబేద్కర్ సర్కిల్, మయూరి హోటల్ పక్కన మార్కెట్ ఏరియాలో గల ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. పట్టణంలో ట్రాఫిక్ సమస్యలు లేకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. రద్దీగా ఉండే ప్రాంతాల్లో రోడ్డు కి ఇరువైపులా ఉండే తోపుడు బండ్లు మరియు చిరు వ్యాపారులు రోడ్ల పైకి రావటం వల్ల ట్రాఫిక్ పెరుగుతుంది, దాని వల్ల ప్రజలకి ఇబ్బంది కలుగుతుంది. ఈ చిరు వ్యాపారులతో ఒక మీటింగ్ ఏర్పాటు చేసి ఒక నెల వ్యవధి లొ ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా చేస్తా మన్నారు. రోడ్లకు పక్కన గల బండ్లు రోడ్ల మీదకు రాకుండా, ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. బస్టాండ్ వద్ద ఆటోలు ఆపకుండా చూడాలన్నారు. ఆర్టీసీ కాంప్లెక్స్ లకు ఎదురుగా ఉన్న దుకాణాలను తొలగించేందుకు యజమానులతో మాట్లాడి తగు తక్షణ చర్యలు చేపట్టాలని ఏ.ఎస్పీ కి సూచించారు. ట్రాఫిక్ అంతరాయం కలిగే ప్రాంతాలను గుర్తించి నియంత్రణ మార్గాలు అన్వేషించాలని సూచించారు. బస్టాండ్ వద్ద ఓ మహిళ ఆటో డ్రైవర్ కంటపడింది ఆమెను ఎస్పి అక్కున చేర్చుకుని, ఆప్యాయంగా పలకరించి, ట్రాఫిక్ ఇబ్బందుల గూర్చి కనుక్కున్నారు. ఇందులో ఎస్పీ వెంట ఏఎస్పి రాజేష్ మీనా, ఇన్స్పెక్టర్ ప్రేమ్ కుమార్, ప్రవీణ్ కుమార్, ప్రవీణ్ కుమార్, ఎస్సై అశోక్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## చైనా మాంజా వినియోగం చట్ట రీత్యా నేరం



**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 11, (ప్రజాజ్యోతి)**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిషేధించిన చైనా మాంజా వినియోగం చట్టరీత్య నేరమని ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి తెలిపారు. శనివారం ఉదయం స్థానిక ఆదిలాబాద్ పట్టణంలో చైనా మాంజా ను విక్రయిస్తున్నారని విశ్వసనీయ సమాచారం మేరకు ఆదిలా బాద్ వన్ టౌన్, టూ టౌన్ ఇన్స్పెక్టర్లు, సిబ్బంది సహకారంతో పలు దుకాణాలలో తనిఖీ చేశారు. అశోక్ రోడ్ లో ఉన్న లక్ష్మీ సీజనల్ షాప్ లో ఓనర్ శ్రీనివాస్ వద్ద 50,000 విలువ చేసే నిషేధిత చైనా మాంజ లభ్యమైంది అని ఆయన పై ఆదిలాబాద్ ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేస్తున్నట్లు వివరించారు. దుకాణాల యజమానుల కు, వర్తక వ్యాపారులకు, నిషేధిత చైనా మాంజాను విక్రయించినట్లయితే వారిపై నూతన చట్టం ప్రకారం కేసులు నమోదు చేయబడతాయని హెచ్చరించారు. ప్రజా జీవన విధానానికి పశువులకు ఆపదను కలిగించే చైనా మాంజా వినియోగం ప్రమాదకరమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ ఒకటవ పట్టణ సీఐ సునీల్, రెండవ పట్టణ సీఐ కరుణాకర్ సిబ్బంది పాల్గొన్నారు.




# రాజకీయంగా ఎదుగుదలను... ఓర్వలేకనే బురద రాజకీయాలు

**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 11, (ప్రజాజ్యోతి)**

ప్రజల మన్ననలను పొందుతూ పార్టీలకతీతంగా కృషి చేస్తుంటే ఓర్వలేక కంది శ్రీనివాస్ రెడ్డి బురద జల్లే రాజకీయాలు చేస్తున్నాడని అదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. లేనిపోని ఆరోపణలు చేస్తే ప్రజలు విశ్వసించరని నీ గురించి నీ వ్యవహార శైలి నచ్చకనే ప్రజలు నిన్ను తిరస్కరించారని ఆయన అన్నారు. 30 సంవత్సరాల నుంచి రాజకీయాల్లో ఉన్నానని ప్రజలకు జవాబుదారీగా ఉన్న నాయకులు హుందాగా వ్యవహరించాలని ఆయన అన్నారు. అదిలాబాద్ లో నా ఇల్లు తప్ప అన్ని భూములు కబ్జా చేసినట్లుగా ఆరోపించారంటేనే అందులో ఎంత నిజముందో అర్థం అవుతుందని ఆయన అన్నారు. అక్రమంగా ఆస్తులు కూడపెట్టుకున్నారని అనడంలో అర్థం లేదని కష్టపడి ఆస్తులు సంపాదించుకోవడం కూడా తప్పేనా అని ఆయన ప్రశ్నించారు. బీసీలు ఎదుగుతుంటే అగ్రవర్ణాలకు చెందిన కంది శ్రీనివాసరెడ్డి ఓర్వలేక పోతున్నారని మండిపడ్డారు. ఎన్నికల సమయంలో జోగు రామన్న నేను ఒకటే అని దుష్ప్రచారం చేసిన ప్రజలు నిండు మనసుతో ఆశీర్వదించి గెలిపించారని ఆయన అన్నారు. బీసీ బిడ్డగా రాజకీయంగా ఎదుగుతుంటే ఓర్వలేక దురుద్దేశంతో అవమానించే రీతిలో మాట్లాడడం ఎంతవరకు సమంజసమని ఆయన అన్నారు. అదిలాబాద్ అభివృద్ధి విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని, జిల్లా మంత్రి సీతక్కను కలిస్తే తప్పేంటి అని, వాళ్లు తనకిచ్చే గౌరవాన్ని చూసి ఓర్వలేక తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని ఆయన అన్నారు. లక్షల మంది భక్తి శ్రద్ధలతో నిర్వహించిన మహా యాగాన్ని సైతం రాజకీయం చేయడం మంచిది కాదని ఆయన సూచించారు. కంది చేసిన మోసాల గురించి వివిధ ఛానళ్లు ప్రసారం చేశాయి తాను ఏమాత్రం పట్టించుకోలేదని, ప్రజా ప్రతినిధులు హుందాగా విలువలకు కట్టుబడి ఉండాలని ఆయన హితవు చెప్పారు. సాత్నాల ఇరిగేషన్ కోసం ఉంచిన భూమిని కబ్జా చేశారు. జిల్లా కలెక్టర్ స్వయంగా ఉత్తరం రాశారు. ఇరిగేషన్ కు సంబంధించిన స్థలంలో భూకబ్జా చేశారు. మూడేళ్ళ కిందటి ఖాళీ భూమి ఉంది. అవసరమొస్తే మేము మాట్లాడే మాటలకు వారు బయట తిరగలేరు. బీసీలు రాజకీయంగా, ఆర్థికంగా వెనకబడే ఉండాలన్న ఉద్దేశంతో అఫిడవిట్ లో తప్పులు ఉన్నాయని కూడా ఆరోపించారు. హైకోర్ట్ లో కేసు ఉండే. నేను ఎక్కడైనా తప్పు చేసినట్లు ఉంటే పూర్తి విచారణ జరపాలని అన్నారు. చీప్ జిమ్మిక్కులు చేయవద్దని సూచించారు. పదేళ్ల కిందట నాకున్న కంపెనీలలో షేర్ల గురించి అఫిడవిట్ లో రాశాము. నా చుట్టుపక్కల ఉన్నవారికి భూములు ఉండొద్దా అని ప్రశ్నించారు. పత్రిక మిత్రులకు స్థలాలు ఇవ్వడం తప్పా అని ప్రశ్నించారు. చచ్చినా బతికినా బీజేపీ పార్టీ లో ఉంటానని ప్రగల్భాలు పలికి ఏడాదిలోనే పార్టీ మారారని, ప్రజలు గమనిస్తూనే ఉన్నారని పేర్కొన్నారు. రాజకీయంగా బురద జల్లాలన్న ఉద్దేశ్యంతో నేను కేవలం పదవ తరగతి మాత్రమే ఉన్నాను అని, డిగ్రీ పరీక్షలు రాస్తేనే సర్టిఫికెట్ వచ్చిందని, మంత్రి అయ్యాక సీతక్క ఎల్ఎల్ బి పరీక్ష రాశారని, ఆమెది కూడా తప్పేనా అని ప్రశ్నించారు. మేము మాత్రమే రాజకీయాలు చేయాలని చూస్తే చరిత్ర క్షమించదని, సామాన్య కుటుంబం నుండి వచ్చానని, ముఖ్యమంత్రి తో మాట్లాడినా ఓర్వలేక పోతున్నారని అన్నారు. రాజకీయాల్లో హుందాగా ఉండాలని, నోరు జాగ్రత్తగా అదుపులో పెట్టుకో అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు జిల్లా అధ్యక్షులు బ్రహ్మానందం, నాయకులు ఆదినాద్, నగేష్, రత్నాకర్ రెడ్డి, రమేష్, వేణుగోపాల్, లాలా మున్నా, ఆకుల ప్రవీణ్, సోమ రవి, జోగు రవి, రాజేష్, రఘుపతి, శ్రీనివాస్, సుభాష్, దయాకర్, రాష్ట్రపాల్, బోయర్ విజయ్, భీమ్ సేన్ రెడ్డి, రవి రెడ్డి, వేద వ్యాస్, మహేందర్, తదితరులు ఉన్నారు.

# ఆదివాసీ కుటుంబాలకు పోలీసుల అండ...





(మొదటి పేజీ తరువాయి...)

పోలీసులు ఉన్నారని, ప్రజా శ్రేయస్సే పోలీసుల ధ్యేయం అన్నారు. గతంతో పోల్చుకుంటే ప్రస్తుతం ఎన్నో సౌకర్యాలు మెరుగు పడ్డాయని తల్లిదండ్రులు అందరూ తమ పిల్లలను చక్కగా చదివించుకుని ప్రభుత్వం ప్రవేశపెట్టిన సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. పిల్లల ఉన్నత చదువుల కోసం ప్రభుత్వ హాస్టల్స్ కలవు అందులో చేర్పించి చదివించాలి. సెలువుల లో ఇంటికి వస్తే వారిని సెలవుల అనంతరం మళ్ళీ తిరిగి హాస్టల్ లకు తప్పక పంపించాలి అప్పుడే వారు మంచిగా చదువుకొని ఉద్యోగాలు సాధిస్తారు ఉన్నత స్థాయిలో ఉంటారు. గిరిజనుల శ్రేయస్సు కోసం పోలీస్ శాఖ ఎల్లవేళలా సంసిద్ధంగా ఉంటుందని తమ పిల్లలు చదువుకొని జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని కోరుకుంటుందని, గిరిజనులకు ఎల్లవేళలా క్షేత్రస్థాయి పోలీస్ అధికారులు అందుబాటులో ఉండి వారికి ప్రతి విషయంలో తోడ్పాటును అందిస్తూ వారి ఉన్నతికి కృషిచేయాలని సూచించారు. గిరిజనులను విద్య, వైద్యం వంటి కనీస సౌకర్యాలు కల్పించి వారి ఉన్నతికి తోడ్పడడానికి పోలీస్ శాఖ ఎల్లవేళల సంసిద్ధంగా ఉంటుంది అని తెలిపారు. ప్రభుత్వం అందించే వివిధ లబ్ధి కార్యక్రమాలను గిరిజనులకు చేర వేయడానికి పోలీస్ శాఖ ప్రభుత్వం అన్ని శాఖల సమన్వయంతో సంసిద్ధంగా ఉందని అన్నారు. గిరిజనుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని కొన్ని సంఘ విద్రోహ శక్తులు వీరిని ప్రలోభాలకు గురిచేసి వీరిని చెడు మార్గం వైపు నడిచేలా ప్రోత్సహిస్తారు కావున వారి ప్రలోభాలకు లొంగకుండా మంచిని ఎంచుకుని సమాజ శ్రేయస్సుకు పాటు పడాలని సూచించారు. ఎటువంటి కష్టం వచ్చినా ఎల్లవేళలా పోలీస్ శాఖ వారికి అందుబాటులో ఉంటుందని వారు పోలీసులను సంప్రదించాలని సూచించారు. ఆదివాసులు అసాంఘిక శక్తులకు దూరముగా ఉండాలని గ్రామాలలో ఎవరైనా అనుమానాస్పదంగా కొత్త వ్యక్తులు కనిపించిన, పోలిసులకు తెలియచేయాలని అభివృద్ధి వైపు అదివాసులు దృష్టిసారించాలని మారుమూల గ్రామాలను సందర్శించి ప్రజలకు మరింత చైతన్య పరచాలని తెలిపారు. ముఖ్యంగా ఆదివాసి గిరిజన గ్రామాల్లో పర్యటించాలని, స్థానిక సమస్యలను తెలుసుకోని, వెంటనే పరిష్కరించే మార్గాన్ని అన్వేషించాలని సూచించారు. ప్రజలకు కేవలం శాంతిభద్రతల సమస్య కాకుండా ఇతర సమస్యలున్నా నిర్భయంగా పోలీస్ స్టేషన్కు వచ్చి తమ సమస్యలు వివరించినట్లయితే వాటి పరిష్కారానికి తమ వంతుగా కృషి చేస్తామని ఇతర ప్రభుత్వ శాఖల సమన్వయం తో సమస్యల పరిష్కారంకు కృషి చేస్తాం అన్నారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్, తాండూర్ సీఐ కుమార్ స్వామి, మాదారం ఎస్ఐ సౌజన్య, తాండూర్ ఎస్ఐ కిరణ్, పోలీస్ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, ప్రజలు, కుల పెద్దలు పాల్గొన్నారు.

# రైతు బంధు, రైతు భీమా పథకాలను కొనసాగించాలి

(మొదటి పేజీ తరువాయి...)

ముందు రైతులకు మూడు పంటలకు అందజేయాలన్నా, ఆ డిమాండ్లను నేడు సీఎం రేవంత్ రెడ్డి ఎందుకు రైతులకు ఇవ్వ లేకపోతున్నారని, జోగు రామన్న ప్రశ్నించారు. 420 హామీలతో పాటు ఎలక్షన్ కోడ్ వంకతో మరోసారి ప్రజలను రైతులను మోసం చేసే పనిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని పేర్కొన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలకు రావాలని హెచ్చరించారు. ప్రజా సమస్యలను పట్టించుకోని కాంగ్రెస్ నాయకుడు గ్రామాలలో తిరగలేరని, బహదూర్, దీపాయిగూడ, కామాయి మేడి గూడా, జామిని ఇలా ప్రతి గ్రామాల్లో రైతుబంధు రైతు బీమా రాక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. నేడు రైతుల పక్షాన ధర్నా నిరసన కార్యక్రమాలు ను బి ఆర్ఎస్ పార్టీ చేస్తా ఉంటే ఈ కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసులపై ఒత్తిడి పెంచి అక్రమ అరెస్టులకు పాల్పడటం సిగ్గు చేటు అని అన్నారు. కేవలం సాగులో ఉన్న భూములకే రైతుబంధు ఇస్తాననడం రాళ్లు రప్పలు వంటి భూములకు ఇవ్వమని రైతుల డబ్బులను ఎగకుంటే ఆలోచన చేయడం సమంజసం కాదన్నారు. ఈ కార్యక్రమంలో ఇజ్జగిరి నారాయణ, యాసం నర్సింగరావు, మార్శెట్టి గోవర్ధన్, లింగారెడ్డి, గణేష్ యాదవ్, విజేయ్, చందాల రాజన్న, పుంద్రు వెంకట్ రెడ్డి, బట్టు సతీష్, రామ్ రెడ్డి, ఉషన్న, భోజన్న, పురుషోత్తం, దేవన్న, గంగన్న. కస్తాల ప్రేమల, స్వరూప రాణి, పర్వీన్, కరుణ, వాగ్మారె ప్రశాంత్ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కొత్తపల్లి బంజారా దీక్ష భూమిలో జాతర ఉత్సవాలు





**నార్నూర్ జనవరి 11 (ప్రజా జ్యోతి )**

నార్నూర్ మండలం కేంద్రంలోని కొత్తపల్లి హెచ్ గ్రామంలో ఘనంగా బంజారా దీక్ష గురువు శ్రీ సంత్ ప్రేమసింగ్ మహారాజ్ గురు మిలన్ భోగ్ దినోత్సవం సందర్భంగా ప్రతీ సవంత్సరం జాతర ఉత్సవాలు నిర్వహించడంతో శనివారం రోజు నాలు మూలల నుంచి బంజారా సమాధానం వేల సంఖ్యలో పాల్గొని ఉత్తసావని విజయవంతం చేయడం జరిగింది ఈ జాతర ఉత్సవాలో ఉమ్మిడి ఆదిలాబాద్ జిల్లా ఏంపి గేడం నగేష్.ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ భోజ్జు పటేల్. ఆసిఫాబాద్ ఇంచార్జి శామ్ నాయక్. భోత్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్.మరియు తెలంగాణా, మహారాజ్ నుంచి ఎమ్మెల్యే అధికారులు ప్రజాప్రతినిధులు బంజారా సమాజ పెద్దలు. భక్తులు తదితరులు వచ్చి ఉత్సావం ను విజయవంతం చేయడం జరిగింది.

# క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన బోథ్ ఎమ్మెల్యే

### గెలిస్తే గర్వం – ఓడితే నిరాశ చెందొద్దు , –ఆటను ఆస్వాదించాలి –గెలుపు క్రికెట్ ఆటది, –బోథ్, ఎమ్మెల్యే అనిల్ జాదవ్






**బోథ్, జనవరి 11 (ప్రజా జ్యోతి )**

బోథ్ మండలంలోని దన్నూర్ బి గ్రామంలో అంబెద్కర్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించే క్రికెట్ టౌర్నమెంట్ లో. ముఖ్యఅతిథిగా పాల్గొన్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్. ముందుగా ఎమ్మెల్యే టాస్ వేసి టౌర్నమెంట్ ను ప్రారంభించారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకున్న రు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గెలుపోటములను పక్కన పెట్టి యువకులు క్రీడల్లో రాణించాలని గెలిస్తే గర్వం ఓడితే నిరాశ చెందొద్దని తెలిపారు. అలాగే గెలుపు క్రికెట్ ఆటదని చెప్పారు. ముఖ్యంగా ఆటను ఆస్వాదించాలని క్రీడల వల్ల మానసిక ఉల్లాసంతో పాటుగా శారీరక దృఢత్వం పెంపుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ నారాయణ రెడ్డి, మాజీ ఎంపీపీలు తుల శ్రీనివాస్, రాథోడ్ సజన్, శ్రీధర్ రెడ్డి, బాపురెడ్డి, జగన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ చొరవతో.. అడెల్లి రోడ్డు ప్రయాణం సాఫీగా





**బోథ్, జనవరి 11 (ప్రజా జ్యోతి )**

బోథ్ ప్రాంత చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఇతర ప్రాంతాల నుండి ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన అడెల్లి పోచమ్మను దర్శించుకోవడానికి దూర భారం తగ్గుతుంది అనే ఉద్దేశంతో బోథ్ మండలంలోని కుచులాపూర్ దన్నూరు బి మీదుగా అడెల్లి పోచమ్మ దర్శించుకోవడానికి దగ్గరి మార్గం ఉండటం మూలంగా ప్రయాణికులు ఈ మార్గం ఉందని ప్రయాణిస్తుంటారు. అయితే ఇటీవల వరకు ఈ దారి అధ్వానంగా తయారై ప్రయాణానికి కష్టతరంతో కూడి వీలు లేకుండా రాళ్లు రప్పలు తేలి నానా కష్టాలు తో ప్రయాణికులు ప్రయాణం సాగించాల్సిన దుస్థితి. ఈ క్రమంలో ఈ ప్రయాణ దారి విషయమై అదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు జి నగేష్ దృష్టికి పలువురు నాయకులు తీసుకు వెళ్లడంతో స్పందించిన ఎంపీ ప్రత్యేక చొరవతో కదిలిన ఆర్ అండ్ బి అధికార యంత్రాంగం 500 మీటర్ల వరకు ఎర్ర మట్టితో రోడ్డును చదును చేయించి రోడ్డు ప్రయాణానికి వీలుగా సాఫీగా సాగేలా అధికారులు వేయించారు. ఈ సందర్భంగా దన్నూరు బి మాజీ సర్పంచ్ జి రాజేశ్వర్ రెడ్డి ఎంపీ ప్రత్యేక చొరవకు ఎర్రమట్టితో రోడ్డు నిర్మించడం పట్ల హర్షాన్ని వ్యక్తం చేశారు.

## జాతీయ ఎస్సీ కమీషన్ సభ్యు ల ను కలిసిన మాంగ్ సమాజ్ నేత

**ఆదిలాబాద్ బ్యూరో జనవరి 11, (ప్రజా జ్యోతి )**

హైదరాబాద్ జాతీయ ఎస్సి కమిషన్ సభ్యులు వి.రామ చందర్ ని మాంగ్ సమాజ్ నేత లు మర్యాద పూర్వకంగా కలి శారు. హైదరాబాద్ లో ని వారి కార్యాలయంలో మర్యాదపూ ర్వకంగా కలిసి ఒక వినతి ప త్రం సమర్పించారు. మాంగ్ స మాజ్ తెలంగాణ బ్రోచర్ తో పాటుగా మాంగ్ సమాజ్ ప్రజ లు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను వివరిస్తూ వాటిని పరిష్కారించాలని కోరారు. ఈమేరకు ఒక విజ్ఞాపన పత్రం ను అందజేశారు. దీనికి స్పందించిన ఎస్సీ కమీషన్ సభ్యులు మాంగ్ సమాజ్ సమస్యల పరిష్కారం కోసం అన్ని వేళల స హాయసాకారాలు అంది స్తాన ని, జాతీయ స్థాయిలో కూడా అండగా ఉంటానని వారికి భ రోసా ఇచ్చారు. ఈ కార్యక్రమం లో మాంగ్ సమాజ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు గాయ క్వాడ్ తులసీదాస్ మాంగ్ తదితరులు పాల్గొన్నారు.



## నిర్మల్ కలెక్టరేట్ లో ఘనంగా వడ్డే ఓబన్న జయంతి వేడుకలు



**నిర్మల్ టౌన్ జనవరి, 11 (ప్రజాజ్యోతి )**

శనివారం కలెక్టరేట్ లో నీ సమావేశం మందిరంలో వడ్డే ఓబన్న జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వడ్డే ఓబన్న చిత్రపటానికి పూలమాలను వేసి అంజలి ఘటించారు. వడ్డెర సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు సంపంగి ప్రభాకర్ మాట్లాడుతూ, పీడిత వర్గాల హక్కుల కొరకు పోరాడిన గొప్ప వ్యక్తి ఓబన్న అని తెలిపారు. వడ్డెర జాతి వారు ఈస్ట్ ఇండియా కంపెనీ ఆధీనంలో ఉన్నప్పుడు రేనాటి పాలెగాళ్లకు, కంపెనీ పాలెగాళ్లకు చెల్లించే జీతభత్యాలు విషయంలో మొదలైన సంఘర్షణ సాయుధ పోరాటంగా మారుటలో ముఖ్యపాత్ర పోషించారని తెలిపారు. ఉయ్యాలవాడ నరసింహా రెడ్డి చేసిన సాయిధ పోరాటానికి వడ్డే ఓబన్న సైన్యాధ్యక్షునిగా వ్యవహరించారన్నారు. ఇటువంటి పోరాట యోధుల జయంతిని అధికారికంగా నిర్వహించడం గొప్ప విషయం అని తెలిపారు. ఇటువంటి వ్యక్తుల జయంతులను అధికారికంగా నిర్వహించడం ద్వారా నేటి తరాలకు వారి పోరాట గాథల్ని తెలిపిన వారిమవుతామన్నారు. జిల్లా వెనుకబడిన తరగతుల అధికారి శ్రీనివాస్, సహాయ వెనుకబడిన తరగతుల అధికారి సత్యనారాయణ రెడ్డి, కార్యాలయ పర్యవేక్షకులు ఖాలిక్, ఇతర అధికారు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థిని వేధించిన లెక్చరర్ పై కేసు నమోదు

**నిర్మల్ టౌన్ జనవరి, 11 (ప్రజాజ్యోతి )**

నిర్మల్ రూరల్ మండలంలోని ఓ గ్రామానికి విద్యార్థిని వేధించిన లెక్చరర్ పై కేసు నమోదు అయిన ఘటన శనివారం రోజు నిర్మల్ లో చోటుచేసుకుంది. రూరల్ ఎస్సై లింబాద్రి తెలిపిన వివరాల మేరకు నిర్మల్ మండలంలోని ఓ గ్రామానికి చెందిన బాధితురాలు ఇంటర్మీడియట్ చదివే సమయంలో సదరు లెక్చరర్ ఫోన్లు, మెసేజ్లు చేస్తూ వేధించేవాడని, ప్రస్తుతం తాను హైదరాబాదులో చదువుతున్నప్పటికీ లెక్చరర్ పోన్ చేస్తూ వేధిస్తున్నాడని ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## క్రీడలతో మానసిక ఉల్లాసం

### ప్రగతిశీల మహిళా సంఘం పిఓడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి కే లక్ష్మి




**నిర్మల్ టౌన్ జనవరి, 11 (ప్రజాజ్యోతి )**

సంక్రాంతి పండగ సందర్భంగా పిఓడబ్ల్యూ ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో శనివారంరోజున, కబాడీముగ్గుల, మ్యూజికల్ చైర్ పోటీలు క్రీడలు నిర్వహించారు.సంక్రాంతి పండగ సందర్భంగా నిర్మల్ జిల్లా కేంద్రం రామ్ నగర్ లో, శనివారం,రోజున ప్రగతిశీల మహిళా సంఘం. (పి ఓ డబ్ల్యు )(టి యు సి ఐ )జిల్లా కమిటీల ఆధ్వర్యంలో కబాడీ,ముగ్గులు మ్యూజికల్ చైర్, పోటీలు క్రీడలు,నిర్వహించడం జరిగింది ముగ్గుల పోటీలో మొదటి బహుమతి రెండవ బహుమతి గెలుపొందారు. వీరికి పి ఓ డబ్ల్యు జిల్లా కార్యదర్శి కె లక్ష్మి మొదటి బహుమతి అందజేశారు రెండవ బహుమతి పిఓడబ్ల్యు జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ లక్ష్మి అందజేశారు మ్యూజికల్ చైర్ లో మొదటి బహుమతి రవీనా, రెండవ బహుమతి అర్చన, లకు ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి కే రాజన్న ఎస్ గంగన్నలు అందజేశారు ఈ సందర్భంగా కే లక్ష్మి మాట్లాడుతూ ఆటలు శారీరకంగానే కాకుండా మానసిక ఉల్లాసాన్ని ఉత్సాహాన్ని కలిగిస్తాయని అన్నారు ఈరోజు మహిళలు పురుషులతో సమానంగా రాణిస్తున్నారని అన్నారు ఆయన మహిళలను రెండవ శ్రేణి పౌరులుగా మాత్రమే చూస్తున్నారని మహిళలకు తగిన గుర్తింపు లేదని ఆవేదన వ్యక్తం చేశారు మహిళా ప్రతిభకు తగిన గుర్తింపు దక్కాలని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో గంగామణి గోదావరి, అనసూయ సునంద జమున గంగవ్వ రాజవ్వ తదితరులు మహిళలు పాల్గొన్నారు.

## గుండెపోటుతో ఇచ్చోడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మృతి



**ఇచ్చోడ రూరల్ జనవరి 11, (ప్రజా జ్యోతి )**

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయ కుడు ఇచ్చోడ మాజీ కో ఆప్షన్ సభ్యుడు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు, మహమూద్ ఖాన్ గుం డె పోటుతో మృతి చెందారు. తన సొంత పని నిమిత్తం హైదరాబాద్ వెళ్ళిన మైముద్ ఖాన్ అక్కడే షాపులో గుండె పోటుకు గురయ్యారు వెంటనే ఆయన వెంట ఉన్న సోదరులు ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించారు. చికిత్స పొందుతూ శుక్రవారం అర్ధరాత్రి తుది శ్వాస విడిచారు ఆయన మృతి పట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇన్చార్జి ఆడ గజేందర్ ఇతర నాయకులు తీవ్ర ది గ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ కు టుంబ సభ్యులకు, ప్రగాఢ సా నుభూతిని సంతాపాన్ని తెలి యజేశారు. ఓ మంచి సీనియ ర్ నాయకుడిని కోల్పోయామ ని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. మైమూద్ ఖాన్ మృతి పార్టీకి తీరని లోటని వారు వ్యాఖ్యానించారు. శనివారం ఉదయం స్వగ్రామమైన ఇచ్చోడ కు ఆ యన భౌతికకాయాన్ని తీసుకు వచ్చారు. ఇచ్చోడలో ని ఆ య న నివాసం వద్ద పెద్ద ఎత్తున కార్యకర్తలు, అభిమానులు త రలివచ్చి ఆయన భౌతిక కా యానికి నివాళులర్పించారు. శనివారం సాయంత్రం కుటుం బ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నా యకులు కార్యకర్తలు ఆయన అంత్యక్రియలు పూర్తి చేశారు.

## కాన్వెంట్ స్కూల్లో సిల్వర్ జూబ్లీ ఉత్సవాలు

### పాల్గొన్న ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్








**ఆదిలాబాద్ బ్యూరో జనవరి 11, (ప్రజా జ్యోతి )**

అదిలాబాద్ జిల్లా కేంద్రంలోని కాన్వెంట్ స్కూల్లో నిర్వహించి న సిల్వర్ జూబ్లీ అన్యువల్ డే వేడుకలు శనివారం సాయం త్రం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతి థులుగా ఎంపీ గోడం నగేష్, ఎమ్మెల్యే పాయల్ శంకర్ పా ల్గొన్నారు. ముందుగా పాఠ శా ల నిర్వాహకులు వారికి ఘన స్వాగతం పలికారు. పట్టణం లో విద్యాభివృద్ధికి కాన్వెంట్ స్కూల్ చేసిన కృషిని అభినం దించారు. ఈ పాఠశాలలో చది విన వారు ఉన్నత పదవులలో సేవలు అందిస్తున్నారని పేర్కొన్నారు.

## ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు ఆర్థిక చేయూత

**బోథ్, జనవరి 11 (ప్రజా జ్యోతి )**




ఆదిలాబాద్ పట్టణంలో గలరేజోనెన్స్ వరల్డ్ ఆ స్కూల్ కళాశాల యాజమాన్యం పాఠశాలకు కళాశాలకు ఆలస్యంగా వచ్చే విద్యార్థులు చెల్లించే రుసుమును జమచేసి పాఠశాల వార్షికోత్సవం సందర్భంగా బోథ్ మండలం లోని దన్నూర్ బి ప్రాథమిక పాఠశాలకు రేజోనెన్స్ వరల్డ్ ఆ స్కూల్ కళాశాల కరెస్పాండెంట్ ప్రమోద్ రెడ్డి పదివేల ఆర్థిక సహాయంను పాఠశాల ప్రధానోపాధ్యాయులు రావుల శంకర్ కు అందజేశారు. ఈ సందర్భంగా ప్రమోద్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం పేద విద్యార్థులకు చదువుకునుటకు, వారి చిన్న చిన్న అవసరాలు తీర్చడానికి దోహదపడతాయని సదుద్దేశంతో ఇలాంటి సహాయ కార్యక్రమాలు చేపడతా మన్నారు. ఈ సంవత్సరం తాను ప్రాథమిక విద్యను అభ్యసించిన దన్నూర్ బి ప్రాథమిక పాఠశాలో చదివే పేద విద్యార్థులకు తనవంతు సహాయం అందించామన్నారు. తదనంతరం పాఠశాల శనివారం ప్రధానోపాధ్యా యులు రావుల శంకర్ మాట్లాడుతూ రేజోనెన్స్ వరల్డ్ ఆ స్కూల్ కరెస్పాండెంట్ ప్రమోద్ రెడ్డి గొప్ప మనస్సుతో పేద విద్యార్థుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ ఆర్థిక సహాయం అందించడం అభినందనీయమన్నారు. వారు మాపై నమ్మకంతో ఇచ్చిన డబ్బులను ఒక్క పైసా కూడా వృధా కాకుండా పేద విద్యార్థుల అవసరాలను తీర్చుతామన్నారు. ఇలాంటి సేవా దృక్పథం కలిగిన ఆయనకు మా దన్నూర్ బి పాఠశాల విద్యార్థుల పక్షాన, మా పక్షాన కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. మావల మాజి సర్పంచ్ రఘుపతి, రమణాగౌడ్, అల్లం సాయి క్రిష్ణ, శ్రీహరి బాబు, సురేష్ వైద్య, శ్రీనివాస్ గౌడ్, అప్పాల శ్రీనివాస్‌రెడ్డి, భవాని ఆనంద్, విద్యార్థిని విద్యార్థులు ఉన్నారు.

## పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో ఆదివాసీలకు ఒరిగిందేమీలేదు

### దీర్ఘకాలిక సమస్యల పరిష్కా రం పై సీఎం రేవంత్ సానుకూ లం

### వెంటనే స్పందించాలని అధికా రులకు ఆదేశాలివ్వడం హర్షణీయం

### మాజీ పార్లమెంట్ సభ్యులు సోయం బాపురావు

**ఆదిలాబాద్ బ్యూరో జనవరి 11, (ప్రజా జ్యోతి )**



పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో ఆది వాసీలకు ఒరిగిందేమీలేద ని, మాయమాటలతో మభ్య పెట్టి మోసగించారని, ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని మాజీ ఎంపీ సోయం బాపూరావు ధ్వజమెత్తారు. కానీ సీఎం రేవంత్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదివాసీ గిరిజనులు ఎ దుర్కొంటున్న సమస్యల పరి ష్కారంపై సానుకూలంగా స్పందించడం హర్షణీయమన్నారు. కంది శ్రీనివాస రెడ్డి క్యాంపు కా ర్యాలయం ప్రజా సేవా భవన్‌లో శనివారం ఏర్పాటు చేసిన మీ డియా సమావేశంలో ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డికి, ప్రభుత్వానికి ఆదివాసీ సమాజం తరపు న ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఎన్నో ఏండ్లుగా ఆ దివాసులు తమ హక్కుల కో సం, సమస్యల పరిష్కారం కో సం సుధీర్ఘమైన పోరాటం, ఉ ద్యమం చేస్తున్నారని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఏనా డు ఏ ప్రభుత్వం, ఏ ముఖ్య మంత్రి పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. మొదటిసారిగా సీఎం రేవంత్‌రెడ్డి ఆదివాసీ సం ఘాల ప్రతినిధులు, ఆదివాసీ పెద్దలతో సమావేశమై అభిప్రా యాలు సేకరించడం, అనేక స మస్యలపై చర్చించడం నిజంగా అభినందనీయమని అన్నారు. ఆదివాసీలను అన్నిరంగాల్లో అభివృద్ధిపర్చాలనే ఆలోచ నతో కంకణం కట్టుకుని ఆ దిశ గా చర్యలు తీసుకుంటామని చెప్పడం సంతోషకరమన్నారు. గత ప్రభుత్వం అనేక మాయ మాటలు చెప్పి ఏ ఒక్క ఆదివాసీకి న్యాయం చేయలేదని విమర్శించారు. మళ్లీ ప్రతిపక్ష హోదాలోనూ బీఆర్ఎస్ అదే విధానాన్ని అవలంభిస్తోందని మండిపడ్డారు. ఆనాడు సమస్యలపై పోరాటం చేసిన ఉద్యమ నాయకులపై ఎన్నో కేసులు పెట్టారన్నారు. ఆదివాసీల ఉ సురు తగిలే రాష్ట్రంలో బీ ఆర్ ఎస్ అధికారం కోల్పోయింద న్నారు. నాటి నుండి నేటి వర కు ఆదివాసులు విద్య, ఉద్యో గావకాశాలు, రోడ్లు, రవాణా, సాగు, తాగునీటి వంటి పలు సమస్యలు ఎదుర్కొంటున్నార న్నారు. ఆదివాసీ రాయి సెంటర్లకు భవనాలు లేక సమావేశా లు పెట్టుకోవడానికి ఇబ్బందు లు ఎదురవుతున్నాయన్నారు. అలాగే వ్యవసాయ భూములు ఉన్నప్పటికీ బోర్లు లేక సాగు నీరందని పరిస్థితి ఉందన్నారు. వీటిన్నింటిపై కులంకశంగా చ ర్చించిన సీఎం రేవంత్‌రెడ్డి వాటి పరిష్కారంపై సాను కూ లంగా స్పందించా రన్నారు. అంతేకాకుండా ఉద్యమాల్లో ఆదివాసీలపై పెట్టిన కేసులను తొలగించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేశారన్నారు. కొమురం భీం వర్ధంతి, జయంతీలను అ ధికారికంగా జరుపుకోవాలని నిర్ణయించడాన్ని స్వాగతిస్తు న్నామన్నారు. కాంగ్రెస్ ప్రభు త్వం ఆదివాసీల పట్ల సానుకూల ధోరణితో ఉందని తెలిపా రు. సీఎంగా రేవంత్‌రెడ్డి ఒక గొప్ప నాయకుడని, ఆయన తెలంగాణ ముఖ్యమంత్రిగా దొ రకడం అదృష్ట్యం గా భావిస్తు న్నామని తెలియజేశారు. ఈ మీడియా సమావేశంలో మాజీ జడ్పీటీసీలు గోక గణేష్‌రెడ్డి, బొల్లారం బాబన్న, నాయకులు లోక ప్రవీణ్ రెడ్డి, మహిళా నా యకురాలు శ్రీలేఖ ఆదివాసీ, నాయకులు పెందూర్ మోహ న్, తానాజీ, సోయం అవినా ష్, సోము, అల్చెట్టి నాగన్న, దాసరి ఆశన్న, రతన్, దీపక్‌రావు, జలైజాకు, లక్ష్మన్ మహమూద్, సోమా ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

## ఉట్నూర్ ఉద్యాన నర్సరీకి ఉ ద్యాన పాలిటెక్నిక్ ఇంటర్న్ షి ప్ విద్యార్థులు

### నెల రోజుల పాటు ఇక్క డే ,వివిధ పంటల సాగు విధానాల అధ్యయనం ,రైతుల క్షేత్రాల పరిశీలన

### ప్రాజెక్టు రిపోర్టు ఉద్యాన విశ్వ విద్యాలయానికి

**ఆదిలాబాద్ బ్యూరో జనవరి 11, (ప్రజా జ్యోతి )**





శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయ పరిధిలోని ఆదిలాబాద్ జిల్లా దస్నాపూర్ హార్టికల్చర్ పాలిటెక్నిక్ కళాశాలలో రెండో సంవత్సరం చదువుతున్నటు వంటి విద్యార్థినులకు ఇంటర్న్ షిప్ భాగంగా ఐటిడిఏ ఉద్యా న నర్సరీ, ఉట్నూరుకు ప్రాజెక్టు అధికారి ఐటిడిఎ, ఉట్నూరు వారి అనుమతితో కేటాయించారని ఐటీడీఏ ఉట్నూర్ ప్రా జెక్టు ఉద్యాన అధికారి గుడి మల్ల సందీప్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మే రకు విద్యార్థులు ఉద్యాన న ర్సరీ ని చేరుకున్నారు. వీరు నాలుగు వారాల పాటు ఈ ఉద్యాన నర్సరీ లోనే ఉండి వివిధ రకాల పంటల సాగు విధానాలపై అధ్యయనం చే యనున్నారు. వీరికి ప్రాజెక్టు ఉ ద్యాన అధికారి సందీప్‌కుమార్ నర్సరీలో సాగు చేస్తున్న వివిధ పంట క్షేత్రాలపై అవగాహన కల్పించారు. ఉద్యాన నర్సిరి లోని పంటలతో పాటు, మొ క్కల పెంపకం, అంటూ కట్టటం, అలంకరణ మొక్కలు త యారీ, రైతు ఉత్పత్తి సంఘాల ను పరిశీలించడం, వివిధ రైతు ల పంట పొలాలను క్షేత్రస్థా యిలో పరిశీలించి, వివిధ ర కాల సాగు పద్ధతులను తెలు సుకుంటారు. క్షేత్రస్థాయిలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై, వాటికి అవసరమైన పరిష్కారాలను తెలియజేస్తూ ప్రాజెక్టు రిపోర్టును, ఉద్యాన విశ్వవిద్యాలయానికి సమర్పిం చనున్నారు. నెల రోజుల పా టు ఈ అధ్యాయనం జరగనుం ది. ఈ కార్యక్రమంలో హార్టికల్చ ర్ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్, డాక్టర్ మురళి, అధ్యాప క సిబ్బంది అశ్విని, చాణక్య, ఉద్యాన నర్సరీ సాంకేతిక అధి కారిని కుమారి, అర్పిత, తదిత రులు పాల్గొన్నారు.

# ఫ్రూట్ బౌల్ ఆరోగ్యానికి ఎంతో మేలు

### ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్

### ఆరోగ్యానికి చాలా మంచిది

### ఎమ్మెల్యే పాయల శంకర్



**ఆదిలాబాద్ బ్యూరో జనవరి 11, (ప్రజా జ్యోతి)**

నూతనంగా ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో యువకులు ప్రారంభించిన ఫ్రూట్స్ బౌల్ ఆరోగ్యానికి ఎంతో మంచిదని, ప్రతి ఒక్కరూ ఆరోగ్య సంరక్షణ కోసం ఫ్రూట్స్ బౌల్ ను తప్పకుండా తీసుకోవాలని ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్ స్పష్టం చేశారు. ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్, ఎంపి గోడం నగేష్ ని ఫ్రూట్స్ బౌల్ నిర్వాహకులు మర్యాదపూర్వకంగా కలిశారు. మర్యాదపూర్వకంగా కలిసిన ఫ్రూట్ బౌల్ ఫౌండర్స్ దేగల అక్షయ్, పాకాల రామ్ లక్ష్మణ్ లను వారు అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయల్ శంకర్, ఎంపి గోడం నగేష్ లు మాట్లాడుతూ నిరుద్యోగులైన ఈ యువకులు ప్రారంభించిన ఫ్రూట్స్ బౌల్ వ్యాపారం మంచి ఆలోచన విధానమని, దీంతో ఆదాయంతో పాటు కస్టమర్లకు ఆరోగ్యంగా ఉంటుందని అన్నారు. ఇలాంటి వ్యాపారాలలో యువత మరింత ముందుకు రావాలని ఫ్రూట్ బౌల్ ఫౌండర్లతో అన్నారు. నిరుద్యోగులు సొంతంగా కొత్త కొత్త ఆలోచనలతో వ్యాపారాలను ప్రారంభించాలని, దీంతో కొంత మేరకు నిరుద్యోగ సమస్య తీరుతుందని, ప్రతి యువకుడు స్వయం ఉపాధికి అధిక ప్రాధాన్యతను ఇవ్వాలని వారు పేర్కొన్నారు.

## వాసవి క్లబ్ 107 జిల్లా సంయుక్త కార్యదర్శిగా సిర్ప శ్రీకాంత్





**బెల్లంపల్లి, జనవరి 11 (ప్రజాజ్యోతి)**

తాండూర్ వాసవి క్లబ్ సభ్యుడు సిర్ప శ్రీకాంత్ కు వి 107 ఎ జిల్లా క్లబ్బులో సంయుక్త కార్యదర్శిగా చోటు కల్పించామని జిల్లా గవర్నర్ వాసవియన్ ఇల్లందుల కిషోర్ తెలియజేశారు ఈ సందర్భంగా సిర్ప శ్రీకాంత్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో నాకు జిల్లా క్లబ్ లో అవకాశం కల్పించిన గవర్నర్ ఇల్లందుల కిషోర్ జిల్లా కార్పొరేట్ వైస్ చైర్మన్ గోల్డెన్ స్టార్ కేశెట్టి సంతోష్ కుమార్ కు జిల్లా కోశాధికారి బోనగిరి వేణుగోపాల్ కు కృతజ్ఞతలు తెలిపుతు నా వంతుగా నా వంతుగా నేను పూర్తిస్థాయిలో సేవలు అందిస్తానని తెలిపారు.

## శ్రీ లక్ష్మీ గణపతి శివ మార్కండేయ దుర్గాదేవి ఆలయానికి భక్తుల విరాళాలు

**నస్పూర్, జనవరి 11 (ప్రజాజ్యోతి):**



మంచిర్యాల జిల్లా నస్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని సిరికే ఆవరణంలో ఉన్న శ్రీ లక్ష్మీ గణపతి శివ మార్కండేయ దుర్గామాత ఆలయానికి ముందు నిర్మిస్తున్న ఆలయం మండప నిర్మాణానికి మిట్టపల్లి లావణ్య – కాంతారావు దంపతులు మంచిర్యాల వాస్తవ్యులు 10016/– రూపాయలు, తడుక పోశాలు మంచిర్యాల వాస్తవ్యులు 2016/–రూపాయలు ఆలయ కమిటీ సమక్షంలో ఆలయ కమిటీ అధ్యక్షులు సిరిపురం రామన్న, ప్రధాన కార్యదర్శి కొండ శ్రీనివాస్, ట్రెజరర్ కుందారపు రమేష్, ఉపాధ్యక్షులు కట్కూరి రవీందర్, కుందారపు రాములు, కార్యవర్గ సభ్యులు కుడికాల రమేష్, ముఖ్య సలహాదారు గుండు యాదగిరి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు వక్తలు మాట్లాడుతూ .... శ్రీ లక్ష్మీ గణపతి శివ మార్కండేయ దుర్గామాత ఆలయానికి అధిక సంఖ్యలో భక్తులు విరాళాలు ఇచ్చి ఆలయ అభివృద్ధికి తోడుపడవలసిందిగా పట్టణ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# వాహన డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం






### – శ్రీరాంపూర్ సర్కిల్ పోలీస్ ఆధ్వర్యంలో డ్రైవర్లకు రోడ్డు సేఫ్టీ పై ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన సదస్సు

**నస్పూర్, జనవరి 11 (ప్రజాజ్యోతి):**

రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్, (ఐజి), మంచిర్యాల DCP A. భాస్కర్ IPS, ఆదేశాల మేరకు జైపూర్ ACP A. వేంకటేశ్వర్లు పర్యవేక్షణలో రోడ్డు భద్రత వారోత్సవాలు సందర్భంగా శ్రీరాంపూర్ సర్కిల్ పోలీస్ ఆధ్వర్యంలో రోడ్డు సేఫ్టీ పై, ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీరాంపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వేణు చందర్ మాట్లాడుతూ..వాహనాలు నడిపే ప్రతీ ఒక్కరు డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలన్నారు. దేశ భవిష్యత్ యువత చేతిలో ఉందని, తొందరపాటుతనంతో నిర్లక్ష్యంగా వాహనాలు నడిపి ప్రమాదాలకు గురి కావద్దన్నారు. ఆటో డ్రైవర్లు, టాటాఏసీ డ్రైవర్లు, లారీ డ్రైవర్లు తమ వాహనాలను నడిపేటప్పుడు తప్పనిసరిగా ట్రాఫిక్ రూల్స్ రోడ్ సేఫ్టీ పాటించేలా చూడాల్సిన బాధ్యత వారిపై ఉందని, అతి వేగంతో, అజాగ్రత్తగా వాహనాలు నడపడంతో నడిపే వారితో పాటు ఎదుటి వారు కూడా ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉంటుందని సిఐ తెలియజేయడం జరిగినది. ట్రాఫిక్ రూల్స్ పై, రోడ్ సేఫ్టీ లపై అవగాహనా ఉండాలని, హెల్మెట్ తప్పనిసరిగా ఉపయోగించాలని, రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని, వాహనాలకు సంబంధిత పత్రాలన్నీ కలిగి ఉండాలని సీఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ సి ఐ వేణు చందర్, జైపూర్ ఎస్సై శ్రీధర్, శ్రీరాంపూర్ ఎస్సైలు సంతోష్, లక్ష్మీ ప్రసన్న, శ్రీరాంపూర్ పోలీస్ స్టేషన్ సిబ్బంది, ఆటో, టాటాఏసీ, లారీ డ్రైవర్లు పాల్గొన్నారు.

## ఎలగడప వాసికి జాతీయస్థాయి ప్రీమియర్ అవార్డు




**కడెం, జనవరి 11 (ప్రజాజ్యోతి):**

జాతీయస్థాయి ప్రీమియర్ అవార్డును కడెం మండలం ఎలగడప గ్రామానికి చెందిన యువ చిత్రకారుడు అబ్దుల్ సాజిద్ అందుకున్నారు. శనివారం హైదరాబాదులోని తెలంగాణ సారస్వత పరిషత్ ఆటోటోరియంలో నిర్వహించిన కార్యక్రమంలో పారిపెల్లి రవిశ్రీ చేతుల మీదుగా సాజిద్ అవార్డు అందుకున్నాడు. యువకుడిని పలువురు నాయకులు, గ్రామస్తులు, అభినందించారు.

## స్కాలర్షిప్ కోసం ఆధార్ లో పేరు అప్డేట్ చేసుకోండి

### టెన్త్ మెమోలో ఉన్న ప్రకారం నమోదు చేసుకోవాలి

### ప్రిన్సిపల్ డాక్టర్ కాంపల్లి శంకర్

**బెల్లంపల్లి, జనవరి 11 (ప్రజాజ్యోతి)**




బెల్లంపల్లిలోని ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాలలో చదువుతున్న డిగ్రీ మరియు పీజీ విద్యార్థులు మీ యొక్క పదవ తరగతి మెమోలో ఏ విధంగా అయితే పేరు ఉంటుందో అదే విధంగా ఆధార్ కార్డులో పేరు మార్చుకొని మొబైల్ నెంబర్ను మరియు వేలిముద్రను అప్డేట్ చేసుకొని ఈనెల 16వ తేదీలోగా స్కాలర్షిప్ అప్లై మరియు రెన్యువల్ చేసుకోగలరని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్, స్కాలర్షిప్ ఇంచార్జ్ మహమ్మద్ రఫీ తెలిపారు. పదవ తరగతి మెమోలో ఉన్న విధంగా పేరు ఆధార్ కార్డులో కూడా ఉండాలని, లేనట్లయితే స్కాలర్షిప్ ఆన్లైన్లో అప్లికేషన్ తీసుకోవడం లేదని పేర్కొన్నారు. ఈ విషయాన్ని గమనించి విద్యార్థులంతా పదో తరగతి మెమోలో పేరు ఉన్న విధంగా ఆధార్ కార్డులో కూడా అప్డేట్ చేయించుకుని తద్వారా ఈనెల 16వ తేదీలోగా స్కాలర్షిప్ అప్లై మరియు రెన్యువల్ చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాలలోని స్కాలర్షిప్ నోడల్ ఆఫీసర్ కిష్టయ్యని ఈ క్రింది ఫోన్ నెంబర్ 97018 67606లో సంప్రదించగలరని కోరారు.

## శరణాలయం లో వివేకానంద జయంతి వేడుకలు

**బెల్లంపల్లి, జనవరి 11 (ప్రజాజ్యోతి)**

మంచిర్యాల జిల్లా, బెల్లంపల్లి నియోజకవర్గం తాండూర్ మండల పరిధిలోని రేచిని రైల్వేస్టేషన్ రోడ్ లో గల సేవాజ్యోతి శరణాలయం లో స్వామి వివేకానంద జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు, ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు, అనంతరం శ్రీ స్వశక్తి భారత్ సేవా ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షురాలు శ్రీదేవి మల్లేశం గజ్జెల్లి సగరలు మాట్లాడుతూ నేటి యువత సన్మార్గంలో నడిచి భారత్ ను స్వశక్తి భారత్ గా నడిపించాలి, అభాగ్యుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు యువతి యువకులు ముందుకు రావాలని కోరారు, ప్రతి ఒక్కరూ ఆయన ఆశయాల సాధనకు నిరంతరం కృషి చేయాలని పిలుపునిచ్చారు, నిరంతరం సేవలు చేస్తున్న సేవాజ్యోతి శరణాలయం కు మీరంతా తోడునీడగా నిలవాలని ఎవరైనా సహాయం చేయాలనుకుంటే గూగుల్ ఫే ఫోన్ ఫే నెం:9666152321 కు సహాయం అందించి ఆదరిస్తారని ఆశిస్తున్నాము అని పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో సేవాజ్యోతి శరణాలయం నిర్వాహకులు స్వప్న సగర కృష్ణ సగర, మానసిక మతిస్థిమితం లేని మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీరాంపూర్ పోలీస్ స్టేషన్ లో రోడ్డు భద్రత వారోత్సవాల సదస్సు

**– యూనియన్ అధ్యక్షుడు రాగిడి రాజు**



**నస్పూర్, జనవరి 11 (ప్రజాజ్యోతి ):**

రోడ్డు భద్రతా వారోత్సవాలలో భాగంగా మంచిర్యాల జిల్లా నస్పూర్ మున్సిపాలిటీ శ్రీరాంపూర్ పోలీస్ స్టేషన్ లో సిఐ వేణు చందర్, ఎస్సైలు సంతోష్, లక్ష్మి ప్రసన్న సమక్షంలో శనివారం ఆటో డ్రైవర్లతో రోడ్డు భద్రత అవగాహన సదస్సు జరిగింది. ఇందులో భాగంగా కృష్ణ కాలనీ ఆటో యూనియన్ అధ్యక్షుడు రాగిడి రాజు మాట్లాడుతూ.. ఎక్కువ సమయం రోడ్డుపైన తిరిగేది మనమే కనుక ఆటోలో ప్రయాణించే ప్రయాణికులను సురక్షితంగా వారి గమ్యస్థానానికి చేరవేయడం ఆటో డ్రైవర్ల బాధ్యత అని గుర్తు చేశారు. మన ఆటోలో ప్రయాణించే ప్యాసింజర్ వెనకాల వారిపై ఆధారపడి జీవించే కుటుంబం ఉంటుంది. కాబట్టి వేగంతో వెళ్లకుండా నిదానంగా వెళ్లి వారిని గమ్యస్థానంలో చేర్చాలని అన్నారు. పోలీస్ అధికారులు చెప్పినట్టుగా రోడ్డు భద్రత అంశాలను తూచా తప్పకుండా పాటిస్తూ అపరిచితులు, అనుమానస్పదమైన వ్యక్తులు కనిపిస్తే పోలీస్ వారికి సమాచారం తెలియజేయాలని, ఆటో డ్రైవర్లు ఎల్లవేళలా సహకరిస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగించకుండా ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు భోగే సమ్మయ్య, బొబ్బల కుమార్, ఎండి రహీం, రాజ్ కుమార్, క్రాంతి, శివ తదితరులు పాల్గొన్నారు.

## తవక్కల్ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలు



**రామకృష్ణాపూర్, జనవరి 11(ప్రజాజ్యోతి ):**

రామకృష్ణాపూర్ పట్టణంలోని తవక్కల్ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సంబరాలలో భాగంగా పాఠశాల పేరెంట్స్ కు, జిల్లాలోని పలు ప్రైవేట్ పాఠశాలల టీచర్స్ కు ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తవక్కల్ విద్యా సంస్థల చైర్మన్ అబ్దుల్ అజీజ్, అల్ఫోర్స్ విద్యా సంస్థల చైర్మెన్, ఉమ్మడి ఆదిలాబాద్, మెదక్, కరీంనగర్, నిజామాబాదు జిల్లాల పట్టభద్రుల ఏమ్మెల్సీ అభ్యర్థి ఊట్కూరి నరేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు అందరికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసీ అనంతరం ముగ్గుల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ట్రాస్మా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లెత్తుల రాజేంద్రపాణి, ట్రాస్మా మంచిర్యాల జిల్లా జనరల్ సెక్రటరీ శ్యామ్ సుందర్, ట్రాస్మా మంచిర్యాల జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఉపేందర్, ట్రాస్మా నాయకులు జుల్ఫికేర్, మమత, రామకృష్ణ, క్యాతనపల్లి మున్సిపల్ చైర్మన్ జంగం కళ, వైస్ చైర్మన్ ఎర్రం విద్యసాగర్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గాండ్ల సమ్మయ్య, పలు వార్డుల కౌన్సిలర్స్ రాజేష్ ప్రేమలత, శివ కిరణ్, ప్రేమసాగర్, పార్వతి విజయ, మహిళ నాయకురాళ్లు పుష్ప, కల్పన పాల్గొన్నారు.

## బహుజన 9 న్యూస్ క్యాలెండర్ ఆవిష్కరణ

**బెల్లంపల్లి, జనవరి 11(ప్రజాజ్యోతి )**



బహుజన 9 న్యూస్ ఛానల్ యాజమాన్యం రూపొందించిన 2025 సంవత్సర క్యాలెండర్ ను శనివారం టీపీసీసీ రాష్ట్ర ప్రచార కమిటీ జాయింట్ కన్వినర్ నాతరి స్వామి బెల్లంపల్లి పట్టణంలోని అయన స్వగృహంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ నిరంతరం నిష్పక్షపాతంగా వీక్షకులకు వార్తలు అందిస్తున్న బహుజన 9 న్యూస్ ఛానల్ రూపొందించిన క్యాలెండర్ అద్భుతంగా ఉందన్నారు. తెలంగాణాతో పాటు అన్ని ప్రాంతాలలోని తెలుగు వీక్షకులకు ఛానల్ మరింత దగ్గర కావాలని నాతరి స్వామి ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆయన బహుజన 9 న్యూస్ యాజమాన్యానికి, సిబ్బందికి, ఛానల్ వీక్షకులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## బిజెపి మండల అధ్యక్షుడుగా దూడపాక భరత్ కుమార్, జిల్లా కౌన్సిల్ సభ్యుడుగా రామగౌని మహీధర్ గౌడ్ ఎన్నిక

**బెల్లంపల్లి, జనవరి 11 (ప్రజాజ్యోతి )**



భారతీయ జనతా పార్టీ తాండూర్ మండల అధ్యక్షులుగా మండలానికి చెందిన దూడపాక భరత్ కుమార్, జిల్లా కౌన్సిల్ సభ్యులుగా రామగౌని మహీధర్ గౌడ్ లను ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు జిల్లా ఎన్నికల అధికారి బద్దం లింగారెడ్డి ప్రకటించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యాలయంలో నియామక పత్రాలను అందజేశారు. భారతీయ జనతా పార్టీ ని బూత్ స్థాయిలో బలపేతం చేస్తూ పార్టీ అభివృద్ధి కొరకు నిరంతరంగా కృషి చేస్తామని స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ బాధ్యతలు రావడానికి కృషిచేసిన జిల్లా అధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి, జిల్లా ప్రధాన కార్యదర్శి రజనీష్ జైన్ లకి కృతజ్ఞతలు తెలిపారు.

## యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో క్రికెట్ కిట్ పంపిణి



**బెల్లంపల్లి, జనవరి 11(ప్రజాజ్యోతి )**

బెల్లంపల్లి నియోజకవర్గంలో తాండూర్ మండల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పట్టెం విష్ణుకళ్యాణ్ ఆధ్వర్యంలో కొత్తగూడి సెల్ యువకులకు క్రికెట్ కిట్ పంపిణి చేయడం జరిగింది యువత చదువు తో పాటు క్రీడా లో కూడా రాణించి చెడు దారి పట్టకుండా ఆరోగ్యం తో పాటు భవిషత్తు కూడా కాపాడుకోవడం లో తొడ్పాడుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో తాండూర్ మండల అధ్యక్షులు ఎండి ఈసా మాజీ ఎంపీపీ సిరంగి శంకర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి జుబేర్. సోషల్ మీడియా కో ఆర్డినటర్ దుర్గం మహేందర్ యువ నాయకులు గణపతి అంజి. పుల్గం శ్రీకాంత్ కోరాళ్ల శంకర్. తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ యువతను క్రీడల్లో ప్రోత్సహించడానికే కబడ్డీ పోటీలు



**నస్పూర్, జనవరి 11 (ప్రజాజ్యోతి ):**

బీజేపీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా స్వామి వివేకానంద జయంతి పురస్కరించుకోని రఘునాథ్ వెరబెల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం లక్షట్టిపెట్ పట్టణంలో నిర్వహించే కబడ్డీ టోర్నమెంట్ ను ఈరోజు స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో 3వ వివేకానంద కప్ కబడ్డీ టోర్నమెంట్ ను బీజేపీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి ముందుగా స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించిన అనంతరం క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపి కబడ్డీ పోటీలను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా రఘునాథ్ గారు మాట్లాడుతూ గ్రామీణ యువతను క్రీడల వైపు ప్రోత్సహించాలానే ఉద్దేశంతో ప్రతి ఏడాది కబడ్డీ మరియు క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నామని రఘునాథ్ తెలిపారు. యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని ఆకాంక్షించారు. మంచిర్యాల జిల్లాలోని యువతను ఉన్నతంగా తీర్చిదిద్దడానికి మరిన్ని క్రీడా పోటీలను నిర్వహిస్తామని తెలిపారు. క్రీడలతో పాటు యువతకు స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్, కాంపిటీటివ్ పరీక్షలకు కోచింగ్ అందించి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు వీరమల్ల హరి గోపాల్, మండల అధ్యక్షులు నాగిరెడ్డి హేమంత్ రెడ్డి, గడ్డం స్వామి రెడ్డి, ఎనగందుల కృష్ణ మూర్తి, గుండా ప్రభాకర్, మాధవరపు వెంకట రామన్ రావు, గాదె శ్రీనివాస్, మోటపలుకుల గురవయ్య, రమేష్ జైన్, బొప్పు కిషన్, కనుగంటి మల్లయ్య, నరేష్ జైన్, తగరపు గంగన్న, సిద్ధార్థ, సమరసింహా, వెంకటేష్, వెంకట రామన, తులసి, పాంచాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నీల్వాయి పోలీసుల ఆధ్వర్యంలో 63 మందికి ఉచిత కంటి ఆపరేషన్లు

**జిల్లా ఐపీఎస్ డీసీపీ భాస్కర్**



**బెల్లంపల్లి, జనవరి 11(ప్రజాజ్యోతి )**

రామగుండం ఐపీఎస్ శ్రీనివాస్ ఆదేశాల మేరకు గత నెలలో నిర్వహించిన మేఘా వైద్య శిభిరం లో కంటి సమస్యలతో బడ పడుతున్న వారిని ఎంపిక చేయడం జరిగింది, ఇట్టి 63 మందిని సి . ఐ కోటపల్లి మరియు ఎస్.ఐ నీల్వాయి ప్రత్యేక చొరవ తీసుకుని అట్టి 63 మందిని మంచిర్యాల, చెన్నూరు పట్టణాలలో గల ఆసుపత్రులకు పంపించి కంటి ఆపరేషన్ లు చేయించారు, శనివారం రోజున నీల్వాయి పోలీసు స్టేషన్ ఆవరణలో కంటి ఆపరేషన్ చేయించుకున్న 63 మందికి మంచిర్యాల డీసీపీ ఐపీఎస్ భాస్కర్ అద్దాలు పంపిణీ చేసి వారికి కంటి వైద్య నిపుణులు శ్రీ. అభిషేక్ పరీక్షలు చేయించారు. ఈ సందర్భంగా డీసీపీ భాస్కర్ మాట్లాడుతూ రామగుండం సి.పి శ్రీనివాస్ సూచనల మేరకు ఈ ప్రాంతంలో స్థానిక పోలీసులు అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నారని, ఆ విధంగా ప్రజలకు దగ్గర అవుతున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో జైపూర్ ఏసిపి వేంకటేశ్వర, కోటపల్లి సీ.ఐ సుధాకర్, నీల్వాయి ఎస్ఐ శ్యామ్, డా,, అభిలాష్ కంటి వైద్యులు పాల్గొన్నారు.

## వీర్ధండి క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన BRS పార్టీ నాయకులు



**కౌటాల, జనవరి 11(ప్రజాజ్యోతి )**

కౌటాల మండలము విర్ధండి గ్రామపంచాయతీ స్థాయి క్రీకెట్ టోర్నమెంట్ ను BRS పార్టీ సిర్పూర్ నియోజకవర్గం నాయకులు ప్రారంభించారు. ఎటువంటి గొడవలకు తవు లేకుండా క్రీడ స్ఫూర్తిని పెంపొదిస్తు, నీయోజకవర్గంలోని అన్ని మండలాల్లో క్రీడలను ప్రోత్సహించే లక్ష్యంతో మన ప్రియతమా నాయకులు డాక్టర్ ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ క్రీడాకారులను ప్రోత్సహిస్తున్నారని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నీయోజక వర్గం కో–కన్వినేర్ కొండా రామ్ ప్రసాద్, కౌటల మండల కన్వీనర్ నాగపురే బండు పటేల్, యూత్ కన్వీనర్ కశిపాక రాజు, అసెంబ్లీ కమిటీ సభ్యులు దుర్గం వెంకటేష్, కాగజ్ నగర్ మండల కన్వీనర్ ఆవుల రాజ్ కుమార్, సీనియర్ నాయకులు చారి గోవింద్ రావు, రామటెంకి నవీన్, జాడి బాజీరావు, RSP ఆర్మీ టీం కిషోర్, కార్తీక్, శ్రీశైలము, గ్రమ పెద్దలు, యువకులు, RSP అభిమానులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## యువజన అధ్యక్షుడు ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

**వాంకిడి, జనవరి 11(ప్రజా జ్యోతి )**



కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలంలోని సంక్రాంతి పండుగను పర్వదినానా తేదీ : 14/01/2025 రోజున వాంకిడి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి పక్కన గల గ్రౌండ్ లో కాంగ్రెస్ పార్టీ యూత్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించబడును.. ఆసక్తి గల ఆడపడుచులు అందరు ఈ ముగ్గుల పోటీలో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించి బహుమతులు గెలుచుకోవాలని కోరుతున్నాము. ఇట్టి పోటీలో మొదటి బహుమతిగా రూ. 6000, ద్వితీయ బహుమతి రూ. 3000, మరియు తృతీయ బహుమతి రూ. 1500, మరియు పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రోత్సహాక బహుమతి ఇవ్వబడును. పూర్తి వివరాల కోసం ఈ నెంబర్ ని సంప్రదించగలరు... 9705749712.